# మనం

కృష్ణా-గుంటూరు

ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల

సోమవారం - 2 - ఫిబ్రవరి - 2026 పేజీలు-6


## శ్రీ కనకదుర్గమ్మ నిత్య అన్నదాన పథకం విరాళం



**విజయవాడ ఇంద్రకీలాద్రి ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )** శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి 1,01,116/- (అక్షరాలా ఒక లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) విరాళం అందజేసిన దిలీప్ శేషు కుమార్ సతీమణి నాగ వెంకట రత్న తేజస్విని రామ్ చరణ యశస్వి నిజాంపేట్, మచిలీపట్నం. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి ప్రసాదం అమ్మవారు చిత్రపటం అందజేశారు

## ఫిబ్రవరి 2న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ


**విజయవాడ కలెక్టరేట్, ఫిబ్రవరి 01, (మనం న్యూస్) :** ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం . పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.



## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దుర్గ గుడి చైర్మన్ బొర్రా గాంధీ



**విజయవాడ ఇంద్రకీలాద్రి ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )** మాఘ పౌర్ణమి సందర్భంగా మంగళగిరి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి. వారు సీతానగరం దేవాలయం నకు విచ్చేసి స్వామి వారికి అభిషేకముల ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము సీతానగరం దేవాలయం తరపున ఉదయం 11:50 ని.లకు మరియు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం తరపున మధ్యాహ్నం 3: 50ని.లకు పట్టు వస్త్రములు దేవస్థానం తరపున కార్యనిర్వహణాధికారి వారు ఆ తదుపరి చైర్మన్ సమర్పించుట, ప్రత్యేక పూజలు నిర్వహించుట జరి గినది



## ఇంద్రకీలాద్రిపై భక్తి ప్రపత్తులతో 'మాఘ పౌర్ణమి'

# గిరి ప్రదక్షిణ పోటెత్తిన భక్తజనం



**విజయవాడ ఇంద్రకీలాద్రి , ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై. మాఘ శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గిరి ప్రదక్షిణ అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. ముహూర్తం మరియు ప్రారంభం తెల్లవారుజామున సరిగ్గా 5:55 గంటలకు గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. ఆలయ కార్యనిర్వహణాధికారి (జు.వా. ) మరియు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ వి.కె. శీనా నాయక్ కొబ్బరికాయ కొట్టి ఈ ఆధ్యాత్మిక యాత్రను అధికారికంగా ప్రారంభించారు. దేవతామూర్తుల ఊరేగింపు: పల్లకిపై కొలువుదీరిన అమ్మవారు మరియు స్వామివార్ల ఉత్సవ మూర్తుల వెంట భక్తులు కాలినడకన ముందుకు సాగారు. 'జై దుర్గ.. జై జై దుర్గ' అనే నినాదాలతో ఇంద్రకీలాద్రి పరిసరాలు మారుమోగాయి. ఏర్పాట్లు: గిరి ప్రదక్షిణ కోసం వైదిక కమిటీ సభ్యులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు.

వివరాలు 4 లో..

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 01 (మనం న్యూస్ )** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను. సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందు బాటు లో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## గాడిదకు మాజీ మంత్రి అంబటి రాంబాబు చిత్రపటాన్ని కట్టి నిరసన తెలిపిన తెలుగుదేశం మహిళలగళం



## ఈ నెల 2వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం: ఫిబ్రవరి 1 మనం న్యూస్) :** ఈ నెల 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయ డానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల,

వివరాలు 2 లో..

# డ్రగ్స్‌పై దండయాత్ర ఆరో రోజు సైకిల్ యాత్ర ప్రారంభం








**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 01 (మనం న్యూస్ )**నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆద్వర్యంలో ఎన్టీఆర్.జిల్లా పరిధిలో 35 రోజులపాటు డ్రగ్స్ రహిత సమాజం కోసం ముందడుగు వేస్తూ డ్రగ్స్ పై దండయాత్ర అనే నినాదంతో 510 కిలోమీటర్ల. సైకిల్ యాత్రలో బాగంగా డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత ఘనంగా సాగుతున్న డ్రగ్స్ పై దండయాత్ర ఆరవ రోజు సైకిల్ యాత్ర కార్యక్రమం. గుణదల సుంధర్ నగర్ మదర్ తెరిస్సా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల విధ్యార్ధినులు మరియు విమ్స్ కళాశాల విద్యార్ధినులు అధిక సంఖ్యలో సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ఉధ్యమ సైకిల్ ర్యాలీ భాను నగర్ నుండి ప్రారంభమై మధురానగర్, బి.ర్.టీ.ఎస్ రోడ్డులో పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేసి 400 మంది విధ్యార్ధినీ విధ్యార్ధులతో డ్రగ్స్ వినియోగించడం వలన కలిగే నష్టాల గురించి మరియు ఎన్.డి.పి.ఎస్. చట్టాల గురించి వివరించడం జరిగింది. అనంతరం ఈ ఉధ్యమ సైకిల్ ర్యాలి అక్కడ నుండి బయలు దేరి భాను నగర్, మధురానగర్, దావుబుచ్చయ్య కాలని, దేవి నగర్, గద్దె వారి పొలాలు మీదుగా ఉలవచ్చారు కంపెనీకి చేరుకున్నారు.

ఈ కార్యక్రమం లో ఏ.డి.సి.పి. ఎం.బి. ఎం.మురళి కృష్ణ సెంట్రల్ ఏ.సి.పి. దామోదర్ గుణదల ఇన్స్పెక్టర్ వాసిరెడ్డి శ్రీనివాస్, మూడవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, మదర్ తెరిస్సా నర్సింగ్ కాలేజీ ఛైర్మన్– అర్జున్ రావు టాస్క్ ఫోర్స్, ఈగల్ బృందం మరియు 400మంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ ఒడిలో మంగళగిరి నారసింహుని నౌకా విహారం

## దుర్గా ఘాట్ వద్ద కనకదుర్గమ్మ పక్షాన వైభవంగా 'ఎదురుకోలు'

**విజయవాడ ఇంద్రకీలాద్రి ఫిబ్రవరి 01 (మనం న్యూస్ )** మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన తెప్పోత్సవం కృష్ణా నదిలో కనువిందుగా సాగింది. మంగళగిరి నుండి విచ్చేసి సీతానగరం లో సేద దీరి విచ్చేసిన స్వామి వారికి, విజయవాడ ఇంద్రకీలాద్రి క్షేత్ర పాలకురాలు శ్రీ కనకదుర్గ అమ్మవారి తరపున దుర్గా ఘాట్ వద్ద అపూర్వ స్వాగతం లభించింది. మంగళగిరి క్షేత్రం నుండి ఉత్సవ మూర్తులు సకల లంఛనాలతో కృష్ణా తీరానికి చేరుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనం (తెప్ప) పై స్వామి వారు, అమ్మవార్లతో కలిసి కొలువుదీరారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్ప దుర్గా ఘాట్ వద్దకు చేరుకోగానే, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్య నిర్వహణాధికారి శీనా నాయక్, మరియు అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు మంగళవాయిద్యాల నడుమ స్వామి వారికి స్వాగతం పలికారు. ఇరు ఆలయాల



పురాతన సంప్రదాయం ప్రకారం.. అన్నయ్యగా భావించే నరసింహ స్వామి వారికి, చెల్లెలు కనకదుర్గమ్మ తరపున పట్టు వస్త్రాలు, పసుపు-కుంకుమ, ఫలపు ష్పాలను అధికారులు సమర్పించారు. కృష్ణా నది మధ్యలో స్వామి వారు విహరి స్తుండగా, తీరం వెంబడి అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మంగళ హారతులు ఇచ్చారు. ఈ దృశ్యం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది. శైవ, వైష్ణవ భేదం లేకుండా జరిగే ఈ ఉత్సవం తెలుగు రాష్ట్రాల్లోనే ప్రత్యేకమైనది. మంగళగిరి నారసింహుడు, ఇంద్రకీలాద్రి దుర్గమ్మల మధ్య ఉన్న ఈ ఆధ్యాత్మిక అనుబంధం తరతరాలుగా వస్తోందని, దీనిని దర్శించడం వల్ల కోటి పుణ్యఫలం లభిస్తుందని పండితులు ఈ సందర్భంగా వివరించారు.

ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు విజయవాడ, గుంటూరు జిల్లాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దుర్గగుడి యంత్రాంగం మరియు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఘాట్ వెంబడి బారికేడ్లు నిర్మించి, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత దుర్మార్గంగా ఉన్నాయని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఆదివారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో




మాట్లాడుతూ వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత దుర్మార్గంగా ఉన్నాయని ధ్వజమెత్తారు.

ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు ని పరుష పదజాలంతో దూషిస్తూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఒక గౌరవప్రదమైన తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రిని వారి కుటుంబ సభ్యుల గురించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు తిరుమల లడ్డు కల్తీ విధానంలో జగన్మోహన్ రెడ్డి వైసీపీ నేతలు అడ్డంగా దొరికిపోయి నేడు ఆ విషయాన్ని పక్కదారి పట్టించే కుట్రలో భాగంగా ఇలాంటి తప్పుడు కోతలు కోయడాన్ని తెలుగుదేశం పార్టీ సైనికులకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తుందని అన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలతో రాష్ట్రంలో ఎక్కడ ఏ అల్లర్లు జరిగినా దానికి అంబటి రాంబాబు, ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిల్ సభ్యులు సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, నేతలు మల్లెల కొండయ్య, కాటగాని నరసింహారావు, రేగండ్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు కేంద్రప్రభుత్వ ప్రాధాన్యత హర్షదాయకం

## శాప్ చైర్మన్ శ్రీ రవి నాయుడు

**విజయవాడ స్పోర్ట్స్ , ఫిబ్రవరి 01 (మనం న్యూస్ )** పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ సమావేశంలో భాగంగా, 'ఖేలో ఇండియా' కార్యక్రమాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో 'ఖేలో ఇండియా మిషన్' (Khelo India Mission) ను ప్రారంభిస్తున్నట్లు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం అత్యంత హర్షదాయకమని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే దశాబ్ద కాలంలో భారత క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే దిశగా ఈ మిషన్ రూపుదిద్దుకోవడం ప్రశంసనీయమని అన్నారు. క్రీడా రంగాన్ని కేవలం వినోదానికి మాత్రమే పరిమితం చేయకుండా, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలకు బలమైన వేదికగా తీర్చిదిద్దాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు.

'ఖేలో ఇండియా మిషన్' ద్వారా అట్టడుగు స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో ఆశాజనకమని రవి నాయుడు తెలిపారు. అదేవిధంగా కోచ్‌లకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ పరిశోధనలకు ప్రోత్సాహం, అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన, నిరంతర క్రీడా పోటీల నిర్వహణ వంటి అంశాలపై ఈ మిషన్ ప్రధానంగా దృష్టి సారించడం క్రీడా రంగానికి మరింత ఊపునిస్తుందని ఆయన అన్నారు. 2030 కామన్వెల్త్ గేమ్స్, 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ సిద్ధమవుతున్న ఈ కీలక సమయంలో, 'ఖేలో ఇండియా మిషన్' దేశానికి అవసరమైన నాణ్యమైన క్రీడాకారుల తయారీలో కీలక పాత్ర పోషిస్తుందని శాప్ చైర్మన్ రవి నాయుడు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు భారత క్రీడా భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశరు



# వీరమ్మని దర్శించుకున్న బోడె ప్రసాద్

**ఉయ్యూరు ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** వీరమ్మ తల్లిని దర్శించుకున్న పెనమలూరు శాసనసభ్యులు ఆదివారం నాడు బోడె ప్రసాద్ దర్శించుకున్నారు. ఉయ్యూరులో జరుగుతున్న గ్రామ తల్లి తిరుణాలలో భాగంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్, వీరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల ఆంక్షలు నెరవేరాలని అమ్మవారిని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని సురక్షితంగా ఉండేలా దీవించాలని ప్రార్ధించినట్లు పేర్కొన్నారు. శాసనసభ్యులు ప్రసాద్ వెంట ఉయ్యూరు సహకార సంఘం అధ్యక్షులు కునపరెడ్డి వాసు, తెదేపా నాయకులు చిరంజీవి పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఈ నెల 2వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం

మొదటి పేజీ తరువాయి

మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజే యవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతో పాటు వారి అర్జీ స్థితిని తెలుసుకో వచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam. ap.gov. in లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చు న్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# జగ్గయ్యపేటలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం

## ఆంబోతు రాంబాబు జోహార్ అంటూ దేశం నేతల నినాదాలు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై ఆంబోతు (అంబటి) రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదేశాల మేరకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బంగారు కొట్లు సెంటర్‌లో ఆంబోతు రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరించారు. ఇలాంటి వ్యాఖ్యలను పార్టీ శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లో సహించబోవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.



# అంబటి రాంబాబు నివాసం పై టీడీపీ మూకల దాడి హేయమైన చర్య

## జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** అంబటి రాంబాబు నివాసం పై తెలుగుదేశం మోకల దాడి హేయ మైన చర్య అని జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.
జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం ఆదివారం నేతలతో కలిసి కన్నీరు నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ. తిరుపతి లడ్డూలు కొవ్వు కలిసిందని ఫ్లెక్సీలు పెట్టి హిందూ మనో భావాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసింది టిడిపి వాళ్లేఅని కూటమి వాళ్ళు ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే పోలీసు వారు చర్యలు తీసు కోకుండా ప్రేక్షకు పాత్ర పోషించారన్నారు.
అంబటి రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ ఇంటి మీద పడి దాడులు చేయటం, ఇల్లు తగలబెట్టడం అనేది శాంతిభద్రతకు విఘాతం కలిగించేలా ఉంది అన్నారు. ఈ రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా



ఎలా ఉందో ప్రజలందరూ చూస్తూనే ఉన్నారనీ పోలీసులు నేతృత్వంలోనే దాడులు చేయుట దారుణం అన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తూ ఉన్నారు ,పచ్చ చొక్కాలకు బానిస కావద్దు, చట్టపరంగా చర్యలు తీసుకోండి అని తన్నీరు హితవు పలికారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమేనని వ్యక్తిగత దాడులకు దిగటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి నప్పటి నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలపై ఒక వ్యూహంతో దాడులు జరుగుతూ ఉన్నాయని, ఇది కక్ష సాధింపు చర్యని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. రేపొద్దున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం, ఈ దాడులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నామని రాంబాబు కి బాసటగా ఉంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, 31 వ వార్డు అధ్యక్షులు మన్నే అప్పారావు, నాయకులు లాహోరి బద్దు నాయక్, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషయ్య, మండల బీసీ సెల్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, సోషల్ మీడియా అధ్యక్షులు సయ్యద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన మళయాళ సద్గురు వైభవ శతాబ్ది మహోత్సవాలు

## పెద్ద ఎత్తున జరిగిన విశ్వశాంతి జ్ఞాన హోమం

**హనుమాన్ జంక్షన్ , పిబ్రవరి 1 ( మనం న్యూస్ ):** హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని పవన్ ఢ పవన్ జ్ఞాన మందిరంలో ఆదివారం శ్రీ మలయాళ సద్గురు వైభవ శతాబ్ది ఉత్సవాలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు హాజరయ్యారు. గత మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిశీచిన ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు జరిగిన కార్యక్రమానికి యార్లగడ్డ వెంకట్రావు జ్ఞాన శాంతి హోమ కార్యక్రమంలో పాల్గొని, సద్గురు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామీజీల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా, వెంకట్రావు ని నిర్వాహకులు మాతృశ్రీ అనసూయమ్మ, యనమదల మహంకాళిరావు, అవిర్నేని చౌదరి తదితర నిర్వాహకులు సన్మానించి సద్గురు స్వామి వారి జ్ఞాపికను అంద జేశారు. ఉదయం నుంచి జరిగిన కార్యక్రమంలో శాంతి హోమం కన్నుల పండుగ గా జరిగింది. వందలాది మంది భక్తులు స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని జన్మ చరితార్థం చేసు కు న్నారు. హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో గత చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున హోమం జరగటం ఇదే మొదటిసారి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. ఆధ్యాత్మిక శోభను తెచ్చారు.



# అసభ్య వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు పై చట్ట పరమైన చర్యలు ఉంటాయి.

## ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్



**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 01( మనం న్యూస్)** టీడీపీ నాయకులు, కార్యకర్తలపై వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేష్ చేసిన అసభ్య వ్యాఖ్యలు క్షమించరానివి. రాజకీయాల్లో దిగజారుడు భాషకు చోటు లేదు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో ఓపిక , సంయమనం పాటిస్తూ చట్టబద్ధ మార్గంలోనే పోరాటం కొనసాగించాలి. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదు ...చట్టమే అందరికీ మార్గదర్శకం. అన్నారు

# అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఏర్పాటు

**గాంధీనగర్ ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )** ఆంధప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జెఎసి విజయవాడ గాంధీనగర్ ఫిలింఛాంబర్ లో ఆదివారం జరిగిన సమావేశంలో రెవిన్యూ జె.ఎ.సి చైర్మెన్ గా భూపతిరాజు రవీంద్ర రాజుని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సెక్రటరీ జనరల్ గా బి. మధుబాబు, కన్వీనర్ బి సుగుణ, కో చైర్మెన్ ఎన్. పెద్దయ్య, ట్రెజరర్ గా చంద్రమౌళి, ఆర్గనైజర్ సెక్రటరీ కె. రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరి ఆర్. శ్రీనివాస్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ జి. శరత్ కుమార్, వైస్-చైర్మెన్స్-9, జాయింట్ సెక్రటరీలు - 9 మందితో మొత్తం 26 మందితో ఆంధ్ర ప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెవిన్యూ జెఏసి ముఖ్య ఉద్దేశ్యం రెవిన్యూలో పని చేస్తున్న విఆర్ఎ నుండి తహసీల్దార్ వరకు వారి సమస్యల పరిష్కారమే అజెండాగా పని చేయడం జరుగుతున్నదని తెలియజేసిన ఏపీఏఆర్ జెఏసి చైర్మెన్ బి. రవీంద్రరాజు ముఖ్యంగా ప్రస్తుతం ఈ రాష్ట్రంలో పని చేయుచున్న వీఆర్ఎ, వీఆర్వో లు, సర్వేయర్లు సమస్యలపై రెవిన్యూ మంత్రి దృష్టికి జెఏసి తరుపున తీసుకెళ్ళి సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తాం అని తెలియజేశారు. అప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ టు రూల్ తీసుకున్న



నిర్ణయాన్ని అమలు చేయలని రెవిన్యూ జెఏసి కూడా తీర్మానం చేయడం జరిగింది. వెంటనే వీఆర్ఏ, వీఆర్వో, సర్వేయర్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. ఈ జేఏసి ఏర్పానికి ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలో ఉన్న ఏపిఆర్ ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర రావు ఈ రాష్ట్రంలో ఉన్న రెవిన్యూ సమస్యలు పట్టించుకోకుండా కేవలం సొంత స్వలాభం కోసం రెవిన్యూ స్పోర్ట్స్ పేరుతో అనాధికారకంగా కోట్లాది రూపాయలు వసూలు చేసుకోవవం, ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి భజన చేయడం అతని నైజం. మొన్నటి వరకు ప్రభుత్వం కూటమి ప్రభుత్యం ముఖ్య మంత్రి ఉద్యోగ సంఘాలకు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లదేని విరమర్శించడం, మరలా లాబియింగ్ లు మొదలు పెట్టి, గత ప్రభుత్వంలో రెవెన్యూస్పోర్ట్స్ 30 లక్షలు మంజూరు చేస్తే ఈ (ప్రభుత్వం లో) 80 లక్షలు మంజూరు చేయించు కోవడంలో అంతర్యం ఏమిటి? గత ప్రభుత్వం మరలా 125 సీట్లతో అధికారం చేపడుతుంది అని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత కాలం స్తబ్దతగా ఉంది రెవెన్యూ స్పోర్ట్స్ 80 లక్షలు కూటమి ప్రభుత్వం తో మంజూరు చేయించుకున్న తర్వాత మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి భజనలు చేస్తే కూటమి ప్రభుత్యం నమ్మే పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వానికి 2024 ఎన్నికలలో ఉద్యోగ సంఘాలు ఎవరు ఎవరికి మద్దతు ఇచ్చారో కూటమి ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని తెలిపిన ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ భూపతిరాజు రవీంద్ర రాజు, సెక్రటరీ జనరల్ బి. మధుబాబు, కన్వీనర్ బి.సుగుణ, కో చైర్మెన్ ఎన్ పద్దయ్య, ట్రెజరర్ చంద్రమౌళి, ఆర్గనైజర్ సెక్రటరీ రాజశేఖర్, పబ్లిసిటీస్ సెక్రటరీ ఆర్. శ్రీనివాస్ తెలియజేశారు.

# దంత సంరక్షణ పట్ల చిన్నవయస్సు నుండే శ్రద్ధ వహించాలి

## డెంటల్ సర్జన్ డాక్టర్ యువ ప్రశాంతి

**హనుమాన్ జంక్షన్,పిబ్రవరి 1 ( మనం న్యూస్ ):** హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లోని శ్రీ లక్ష్మిదంత వైద్యశాల నిర్వాహకులు డెంటల్ సర్జన్ డాక్టర్ ఎ. యువ ప్రశాంతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం లో 80 మంది ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ శిబిరం లో దంత పరీక్షలు నిర్వహించి వైద్యం అందించి అవసరమైన మందుల తో పాటు పేస్ట్ లు ,బ్రష్ లు అందించారు. పిల్లల దంత సంరక్షణ ఎత్తు,వంకర పళ్ళు,పళ్ళ శుభ్రతపై సూచనలు సలహాలు అందించారు.



# వీరమ్మ తిరునాళ్ళలో భక్తులకు అన్నదానం



**ఉయ్యూరు ఫిబ్రవరి 1 (మనం న్యూస్)** కృష్ణా జిల్లా, పెనమలూరు స్థానిక వీరమ్మ దేవాలయం వద్ద రద్దీ దృష్ట్యా ఆదివారం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన మరియు. చలివేంద్రం కార్యక్ర మాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సేవా కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొని దాతల సేవలను కొనియాడారు. భక్తులకు మంచినీటి సౌకర్యాన్ని మరియు అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. దాతలు కాకర్ల గౌరీ శంకర్ మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయగా, లింగం పవన్ కుమార్ కుటుంబ సభ్యులు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ గావించారు. వారి ఉదారతను భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా పినమాల నాగ కుమార్, తిరుమలశెట్టి వాసు, చేవూరి రవి సుధాకర్, మన్నెం అనిల్ కుమార్, పసుపురెడ్డి స్వామి, మహంకాళి పవన్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ సేవలకు ప్రశంసలు

# యువత వివిధ వ్యాపారాల్లో రాణించాలి

## మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్

**ఉయ్యూరు ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లలో భాగంగా బాలకృష్ణ, ఫణిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెయింట్ వీల్ మరియు బ్రేక్ డాన్స్ అమ్యూస్మెంట్ పార్కును ప్రారంభించారు రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా వివిధ వ్యాపారాల్లో రాణిస్తూ పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని, మన ఉయ్యూరులో వీరమ్మ తల్లి తిరునాళ్లు ఇంత పెద్ద ఎత్తున జరగడం మనందరికీ ఆనంద దాయకమని రాజేంద్రప్రసాద్ అన్నారు.



ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు , ఆలయ కమిటీ చైర్మన్ పారుపూడి ప్రసాద్ , టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథ రావు ,శ్రీనివాస్, అజ్మతుల్లా, చలపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సమాచార శాఖకు వన్నె తెచ్చారు

**రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎస్ స్వర్ణలత**



**మచిలీపట్నం: ఫిబ్రవరి 1(మనం న్యూస్):** డ్రైవరు కొల్లూరి వెంకటేశ్వరరావు అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి సమాచార శాఖకు వన్నె తెచ్చారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్ స్వర్ణలత ఆయన సేవలను కొనియాడారు. కృష్ణా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయ డ్రైవరు కొల్లూరి వెంకటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం నగరంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద ఎన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన వీడ్కోలు అభినందన సభకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు, అధికారులు, సిబ్బంది హాజరై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు, అప్పగించిన బాధ్యతలను పూర్తి విశ్వసనీయతతో, బాధ్యతాయుతంగా నిర్వహించారని, కష్ట సమయాల్లో కూడా ఉద్యోగ బాధ్యతలను ఇష్టపడి చేశారని సేవలను కొనియాడారు. దాదాపు 31 ఏళ్ల పాటు అంకితభావంతో తన ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటం గొప్ప విశేషమని, ఆయన నిబద్ధత, సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకం అన్నారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలాషించారు.

అనంతరం సమాచార పౌర సంబంధాల అధికారులు, సిబ్బంది, బంధువులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కనకదుర్గ దంపతులను ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర సమాచార కేంద్రం ఏడి మోహన్ రావు, సహాయ కార్యనిర్వహాక సమాచార ఇంజనీరు జె శ్రీనివాసరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి రాజేష్, ఆడియో విజువల్ సూపర్వైజర్ వివిఎస్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్ బి బాలాజీ, విశ్రాంత ఉపసంచాలకులు కె జయరావు, విశ్రాంత డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎస్ శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

# అసభ్య పదజాలం వాడే నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలి

**కొమ్మారెడ్డి రాజేష్**

**హనుమాన్ జంక్షన్ ,పిబ్రవరి 1 ( మనం న్యూస్ ):** బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాకులపాడు డి. సి, చైర్మన్, క్లస్టర్ 9 ఇంచార్జ్, కొమ్మారెడ్డి రాజేష్ , కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొవ్వా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన బిజెపి శ్రేణులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ 9 ఇంచార్జ్ కొమ్మారెడ్డి రాజేష్ మాట్లాడుతూ రాజకీయాలలో అసభ్య పదజాలం ఉపయోగించే నాయకులను రాజకీయాలనుంచి బహిష్కరించాలని ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మైండ్ గేమ్ రాజకీయాన్ని చేస్తున్నారని, వైసీపీ నాయకులకు ఎలా మాట్లాడాలో ఎలా ప్రవర్తించాలో తెలియకపోతే గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు వద్ద శిక్షణ తీసుకోవాలని కొమ్మారెడ్డి రాజేష్ సూచించారు. బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, రాత్రి అనకా పగలనకా దేశ విదేశాలలో పెట్టుబడులు కోసం పరుగులు తీస్తుంటే చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసభ్యపరచలంతో దూషణకు దిగుతున్నారని 11 సీట్లకు పరిమితం చేసిన వారి మైండ్ సెట్ లో మార్పు రాలేదని మార్పు రాకపోతే రాజకీయాల నుండి ప్రజలు వైసిపి పార్టీని శాశ్వతంగా సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని దయాల అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రైతు నాయకులు తుమ్మల బ్రమ్మాజి,చలసాని శ్రీనివాసరావు , గుండపనేని ఉమా ప్రసాద్ ,పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్,మాదల శ్రీనివాసరావు, తుమ్మల విష్ణు,దన్నే దుర్గారావు, యజ్జవరపు రంగారావు,శ్రీనివాసరావు, నల్లిపోయిన గోపాలకృష్ణ, కొత్తపల్లి రామకృష్ణ, మొవ్వ వేణుగోపాలరావు, కాటూరి విజయభాస్కర్, కర్ర ప్రసాద్ పాల్,బేతా శేష్ కుమార్, , పోతుమర్తి శివరామకృష్ణ, చౌక్కాపు సత్య,మండల అప్పారావు, కుమారస్వామి, యోగేశ్వరరావు ,జాస్తి భూపతి,ముల్పూరి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## వైసీపీ నుంచి శాశ్వత బహిష్కరణే సరైన చర్య: బండి రామకృష్ణ డిమాండ్

**మచిలీపట్నం, ఫిబ్రవరి 1(మనం న్యూస్)**

సీఎం చంద్రబాబు నాయుడు పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబును వైసీపీ పార్టీ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్‌చార్జి, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ డిమాండ్ చేశారు. అంతేకాకుండా చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు.

మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బండి రామకృష్ణ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్‌లను దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. సమాజం సిగ్గుపడేలా వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు ప్రవర్తనను ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు.



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి ఉపయోగించి సుమారు రూ.250 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆ వాస్తవాలను దాచిపెట్టి ముసుగు వేసి అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు నిజాలను గమనించే స్థాయికి చేరుకున్నారని, వైసీపీ నాయకుల మాయ మాటలను ఇక నమ్మే పరిస్థితి లేదన్నారు.

జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్‌లో వైసీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని, అందువల్ల ఆ పార్టీపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వైసీపీ నాయకులను నియంత్రించడంలో పార్టీ అధినేత జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.

రానున్న రోజుల్లో ప్రజలు మరోసారి వైసీపీకి బుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు.

అనంతరం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ నివేదికకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, కొట్టె వెంకటరావు, మహమ్మద్ సమీర్, శాయన శివయ్య, బొప్పిడి చంటి, కొండా మేస్త్రీ, యేసు, వడ్డీ చిరంజీవి, గంపల కృష్ణ, తిరుమల శెట్టి రాజు, నరహరశెట్టి రామ్ జ్యోతి, మంత్రి పృథ్వి, పలనియప్ప రెడ్డి కోటి, కొల్లపల్లి గణేశ్, వేముల చక్రి, ఈవన మణిబాబు, రహీం, పెద సింగు చిరంజీవి, చలమలశెట్టి రమేష్, తోట భాస్కర్, ఉడుముల బుజ్జి, అనిశెట్టి మురళి, ముదినేని ఏసుబాబు, ఏరువ శ్రీనివాస్, త్రిపురారి తదితరులు పాల్గొన్నారు.

# యువత వివిధ వ్యాపారాల్లో రాణించాలి

**మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్**

**ఉయ్యూరు ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లలో భాగంగా బాలకృష్ణ, ఫణిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెయింట్ వీల్ మరియు బ్రేక్ డాన్స్ అమోస్మెంట్ పార్కును ప్రారంభించారు రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా వివిధ వ్యాపారాల్లో రాణిస్తూ పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని, మన ఉయ్యూరులో వీరమ్మ తల్లి తిరునాళ్లు ఇంత పెద్ద ఎత్తున జరగడం మనందరికీ ఆనందదాయకమని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు , ఆలయ కమిటీ చైర్మన్ పారుపూడి ప్రసాద్ , టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథ రావు ,శ్రీనివాస్, అజ్మతుల్లా, చలపాటి శ్రీను పాల్గొన్నారు



# యువత వివిధ వ్యాపారాల్లో రాణించాలి

**మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్**




**ఉయ్యూరు ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లలో భాగంగా బాలకృష్ణ, ఫణిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెయింట్ వీల్ మరియు బ్రేక్ డాన్స్ అమోస్మెంట్ పార్కును ప్రారంభించారు రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా వివిధ వ్యాపారాల్లో రాణిస్తూ పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని, మన ఉయ్యూరులో వీరమ్మ తల్లి తిరునాళ్లు ఇంత పెద్ద ఎత్తున జరగడం మనందరికీ ఆనందదాయకమని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు , ఆలయ కమిటీ చైర్మన్ పారుపూడి ప్రసాద్ , టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథ రావు ,శ్రీనివాస్, అజ్మతుల్లా, చలపాటి శ్రీను పాల్గొన్నారు

# ఫిబ్రవరి 27న ఏపి ఎన్ జిజీఓ రాష్ట్ర సంఘ ఎన్నికలు. ఫిబ్రవరి 8న నామినేషన్ల స్వీకరణ..

**ఎన్నికల అధికారి అచంట రామారాయుడు**

**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )**అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపి ఎన్జిజిఓ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఫిబ్రవరి 8న నామినేషన్లను స్వీకరిస్తామని 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి సంఘ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆచంట రామారాయుడు ప్రకటనలో తెలిపారు. 75 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన ఏపి ఎన్ జిఓ అసోసియేషన్ రాష్ట్ర సంఘానికి సంబంధించి ఒక అధ్యక్షుడు, ఒక సహా అధ్యక్షుడు, 12 మంది ఉపాధ్యాక్షులు, ఒక మహిళ ఉపాధ్యాక్షురాలు, ఒక ప్రధాన కార్యదర్శి, ఒక కార్యనిర్వహణ కార్యదర్శి, ఒక ప్రచార కార్యదర్శి, 5 మంది కార్యదర్శులు, ఒక మహిళ కార్యదర్శి పోస్టులకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఫిబ్రవరి 2వ తేదిన ఏపిఎన్జీజివో రాష్ట్ర సంఘ కార్యాలయంలో ఓటర్ల తుది జాబిత ఉంచడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 8వ తేదిన ఉదయం 9 గంటల నుండి 1.00 గంటల వరకు ఏపిఎన్జివో హోమ్ లో పోటి చేసే అభ్యర్థుల నుండి నామినేషన్ల పత్రాలను స్వీకరిస్తామన్నారు. అనంతరం 3:00 గంటకు నామినేషన్లను పరిశీలించి అర్హత గల అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. ఫిబ్రవరి 9వ తేది ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించడం జరిగిందని ఉపసంహారణ అనంతరం పోటిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఒక్కొక్క పోస్టుకు ఒకరికన్న ఎక్కువ మంది పోటీలో ఉన్నట్లయితే ఫిబ్రవరి 27వ తేదిన ఎన్నికలు నిర్వహించి విజేతలను ప్రకటిస్తామని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు ఒక్కోక్క పోస్టుకు ప్రతి నామినేషన్కు 1000 రూపాయల చొప్పున నామినేషన్ రుసుము కింద చెల్లించాలని చెల్లించిన రుసుము అభ్యర్థులకు తిరిగి ఇవ్వబడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సహాయ ఎన్నికల అధికారిగా ఆర్. ల్యాకు, ఎన్నికల పరిశీలకుడుగా సంఘ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ పురుషోత్తమ నాయుడు వ్యవహరిస్తారని ఎన్నికల అధికారి ఆచంట రామారాయుడు ఆ ప్రకటనలో తెలిపారు.



# ఇంద్రకీలాద్రిపై భక్తి ప్రపత్తులతో 'మాఘ పౌర్ణమి' గిరి ప్రదక్షిణ పోటెత్తిన భక్తజనం

**మొదటి పేజీ తరువాయి**

భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మార్గమధ్యంలో తగిన సౌకర్యాలను పర్యవేక్షించారు. ప్రముఖుల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాస శాస్త్రి ఉత్సవ విభాగం సూపరింటెండెంట్ సునీత గారు, ఇతర ఆలయ సిబ్బంది మరియు వేలాది మంది భక్తులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. మార్గం: ఈ ప్రదక్షిణ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, సీతారా జంక్షన్, చిట్టినగర్ మీదుగా సాగి ఘాట్ రోడ్డు అమ్మవారు వద్ద ముగిసింది. మాఘ పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ చేయడం వల్ల సకల పాపాలు తొలగి, శుభం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



# జాగృతి ఆధ్వర్యంలో పద్మశ్రీ మామిడి రామారెడ్డి గౌరవ స్మరణ కార్యక్రమం

## సహకార సంఘాల వ్యవస్థకు ఆధునిక రూపశిల్పి రామారెడ్డి

**ఉయ్యూరు ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** భారత ప్రభుత్వం 2026 సంవత్సరానికి గణతంత్ర ప్రకటించిన పద్మ పురస్కారాల్లో ఒకరిగా స్వర్గీయ మామిడి రామారెడ్డికు పద్మశ్రీ పురస్కారం లభించిందని జాగృతి కో ఆపరేటివ్ వ్యవస్థాపకులు జీవి రమణ తెలిపారు..సహకార సంఘాల ఆధునిక నిర్మాతగా స్వర్గీయ రామారెడ్డి కి పద్మశ్రీ పురస్కారం రావడానికి హర్షం వ్యక్తం చేస్తూ ఉయ్యూరులో జాగృతి సొసైటీ ఆదివారం కార్యక్రమం నిర్వహించింది. సహకార సంఘాలకు నూతన శక్తిని నింపిన స్వర్గీయ మామిడి రామారెడ్డికి 2026లో పద్మశ్రీ పురస్కారం మరణా నంతరం లభించింది. రైతులు, పశుపాలకులు, మహిళల ఆర్థిక సాధికారత కోసం అంకితమైన జీవితం ఆయనదని ఆయన పేర్కొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో సహకార సంఘాల నడకకు బాటలు వేసి,తెలంగాణ గ్రామీణాభివృద్ధి చరిత్రలో ,ముఖ్యంగా గ్రామీణ మహిళా సాధికారత కోసం కృషిచేసిన రామారెడ్డి పేరు సహకార రంగంలో ప్రత్యేకంగా నిలుస్తుందనీ, రైతులు, పశుపాలకులు, పాల ఉత్పత్తి దారుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చిన వ్యక్తి ఆయన అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే సహకారమే మార్గమని నమ్మి, ఆ ఆలోచనను ఆచరణలో పెట్టిన దూరదృష్టి గల నాయకుడనీ,1995లో నూతన సహకార చట్టాన్ని రూపొందించి ఆనాటి ప్రభుత్వంతో చట్టం చేయించిన ఘనత ఆయనదని , గ్రామీణ స్థాయిలో స్వతంత్ర సహకార సంఘాల నిర్మాణానికి బలమైన పునాది వేశారని అన్నారు. జాగృతి అధ్యక్షురాలు పామర్తి రాజీవి మాట్లాడుతూ పశుపాలన, పాల ఉత్పత్తి రంగాల్లో శిక్షణ, నిర్వహణ, మార్కెటింగ్ వంటి అంశాల్లో రైతులకు దిశానిర్దేశం చేసి, వారి ఆదాయం స్థిరంగా పెరగడానికి కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ, మహిళా పాల సహకార సంఘాల ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. సహకార సంఘాలకు స్వతంత్రత, సభ్యుల హక్కులకు రక్షణ కల్పించే విధానాల రూపకల్పనలో కూడా ఆయన ఆలోచనలు ప్రభావం చూపాయి. సాదాసీదా జీవితం, అంకితభావంతో కూడిన సేవ, ప్రజలపై అపారమైన నమ్మకం ఇవే ఆయన పని శైలి. ఈ సమస్త సేవలకు జాతీయ గుర్తింపుగా భారత ప్రభుత్వం 2026లో ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని మరణానంతరం ప్రకటించింది. ఇది ఒక వ్యక్తికి వచ్చిన



గౌరవమే కాదు, గ్రామీణ భారతాన్ని నిలబెట్టిన సహకార ఉద్యమానికి దక్కిన సత్కారం. మామిడి రామారెడ్డి గారి జీవితం, సేవ, నిబద్ధత, సమాజ మార్పు అంటే ఏమిటో చెప్పే ప్రేరణాత్మక కథ.ముఖ్యంగా ఆధునిక సహకార చట్టాల రూపశిల్పి గా తెలుగు రాష్ట్రాలలో అన్ని సహకార సంఘాలు ఆయన విధానాలను అనుసరిస్తూ విజయపథంలో పయనిస్తు న్నాయి ఆమె తెలిపారు.

# రామలింగేశ్వర నగర్‌లో శనీశ్వర తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

### నందిగామ నియోజకవర్గంలోనే అరుదైన అవకాశం
### స్వామివారి విగ్రహానికి నేరుగా తైలాభిషేకం చేసుకునే సౌభాగ్యం
### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, ఫిబ్రవరి1(మనంన్యూస్) :** నందిగామ పట్టణం రామలింగేశ్వర నగర్‌లో శనీశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవం మరియు స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాలు భక్తుల గోవింద నామస్మరణల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భక్తజన బృందంతో కలిసి పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు.

అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, భారతదేశంలో మహారాష్ట్ర లోని శని సింగనాపూర్ గ్రామంలో భక్తులకు నేరుగా శనీశ్వర స్వామి విగ్రహానికి తైలాభిషేకం చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

అదే విధంగా నందిగామ నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన శనీశ్వర స్వామి విగ్రహానికి కూడా భక్తులు నేరుగా తైలాభిషేకం చేసుకునే అపూర్వ అవకాశం కల్పించబడటం ఎంతో విశేషమని పేర్కొన్నారు.

శనీశ్వర స్వామి విగ్రహావిష్కరణ జరిగి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ ఆలయంలో భక్తులు తమ తమ బాధలను, కష్టాలను స్వామివారికి విన్నవించుకుంటూ నేరుగా తైలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకుంటున్నారని తెలిపారు. ఇటువంటి అరుదైన ఆధ్యాత్మిక అవకాశాన్ని నియోజకవర్గంలో కల్పించడం నిజంగా హర్షణీయమని, భక్తుల విశ్వాసంతో ఈ ఆలయం మరింత ఖ్యాతిని పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ప్రధాన అర్చకులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్తత....

### జోగి నివాసానికి నిప్పు పెట్టిన ఆంధోళన కారులు...



**కొండపల్లి , పిబ్రవరి 01 (మనం న్యూస్)** మాజీ మంత్రులు అయిన అంబటి రాంబాబు, జోగి రమేష్‌లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై చేసిన దుర్భాషలాడారన్న ఆరోపణల నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో నిరసన కార్యక్రమానికి తెదేపా శ్రేణులు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయిలో పలు ప్రాంతాల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఇబ్రహీంపట్నాం చేరుకున్నారు. అనంతరం జోగి రమేష్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి తీవ్ర స్థాయిలో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో మరి కొందరు కార్యకర్తలు సమీపంలోని జోగి రమేష్ నివాసం వద్దకు చేరుకుని అక్కడే ఉన్న వైసిపి కార్యకర్తలతో వాగ్వాదానికి దిగారు. కానీ వందలాదిగా చేరుకున్న తెదేపా కార్యకర్తలను అదుపు చేయడం స్థానిక పోలీసుల వలన కాలేదు. దీంతో రెచ్చిపోయిన తెదేపా శ్రేణులు జోగి రమేష్ ఇంటి వద్ద ఉన్న ప్లెక్సీ బ్యానర్లను చించివేశారు. ఈ క్రమంలో పోలీసులకు తెదేపా శ్రేణులకు తీవ్ర స్థాయిలో తోపులాట జరిగింది. ఈ నేపథ్యంలోనే గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు పెట్రోలు నింపిన సీసాలను జోగి నివాసం పైకి విసరడంతో మొదటి, రెండవ అంతస్తులలో కిటికీలకు తగిలి కొన్ని చెక్క, పివిసి వస్తువులకు నిప్పు అంటుకుని మంటలు, దట్టమైన పొగ చెలరేగింది. అయితే జోగి రమేష్ నివాసంలో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మరి కాసేపటి తరువాత ఆంధోళన కారులను పోలీసులు చెదరగొట్టారు.

# దేవినేని అవినాష్, మొండితోక జగన్మోహన్ రావుల అరెస్టు

### తీవ్రంగా ఖండించిన వైసిపి శ్రేణులు.



**ఇబ్రహీంపట్నం, పిబ్రవరి 01 (మనం న్యూస్)** ఇబ్రహీంపట్నం మండలం జూపూడి వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తో పాటు నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావును, జగ్గయ్యపేట వైసిపి సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు, లను పోలీసులు అదుపులోకి తీసుకుని తొలుత భవానీపురం పోలీసు స్టేషన్ కు తరలించారు. అయితే కొంత సేపటి తరువాత వారిని సత్యనారా యణపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో సత్యన్నారా యణ పురం పోలీసు స్టేషన్ వద్దకు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్సీ రుహుల్లా, మేయర్ రాయన భాగ్యలక్ష్మి , తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త స్వామి దాస్ లతో పాటు వైసిపి శ్రేణులు భారీగా చేరుకున్నాయి. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొ న్నాయి. అయితే అవినాష్, మొండితోక జగన్మోహన్ రావు లకు మద్దతుగా స్టేషన్ వద్దకు భారీగా చేరుకుంటున్న వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాయలం వద్ద మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీహార్ తరహా పాలనకు కూటమి ప్రభుత్వం తెరతీసిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడగా... శాంతిభద్రతలు అదుపు తప్పాయని ఆయన మండిపడ్డారు. తాడేపల్లి వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ... వరుసగా వైయస్సార్సీపీకి చెందిన ముగ్గురు మాజీ మంత్రుల, మాజీ ఎమ్మెల్యేల ఇంటిపై అధికార పార్టీ శ్రేణులు దాడికి పాల్పడ్డాన్ని తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి విడదల రజని దేవాలయం నుంచి తిరిగివస్తున్నండగా కర్రలు, రాళ్లతో దాడి చేసిన టీడీపీ గూండాలు, నిన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు పై హత్యా యత్నం చేయగా.. ఇవాళ మరో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటి ఆటవికంగా దాడికి దిగడాన్ని ఆక్షేపించారు. తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్, కిరోసిన్ బాంబులతో దాడికి దిగారు. జోగి రమేష్ కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే ఈ దారుణానికి ఒడిగట్టారు. కూటమి పాలనలో రౌడీ రాజ్యానికి నిదర్శనం ఇది. ఇలాంటి ఆటవిక చర్యలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను బెదిరించలేరు. లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్న వారిని అదుపుచేయాల్సిన బాధ్యత పోలీసులదే. చంద్రబాబు, లోకేష్ అండదండలతో రాష్ట్రంలో టీడీపీ గూండాలు రౌడీయిజంతో విచ్చల విడిగా ప్రవర్తిస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్నదారు ణాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని.. రాష్ట్రపతి పాలన విధించాలి. రాష్ట్రానికి కేంద్ర బలగా లను పంపించాలి. వైయస్సార్సీపీ నేతలే లక్ష్యంగా టీడీపీ గూండాలు చేస్తున్న పాశవిక దాడుల నుంచి రక్షణ కల్పించాలి. గవర్నర్ గారు కూడా రాష్ట్రంలో టీడీపీ చేస్తున్న అరాచకాలను, కేంద్రానికి నివేదిం చా ల్సిన అవసరం ఉంది. పోలీసులకు కూడా వైయస్సా ర్సీపీ తరపున స్పష్టం చేస్తున్నాం. లా అండ్ ఆర్డర్ ని కాపాడాల్సిన బాధ్యత మీదే. టీడీపీ నేతలు ఈ తరహా దాడులు ఆపకపోతే భవిష్యత్తులో తగిన పరిణామాలు తప్పవని, ఎంత భయపెట్టినా ప్రభుత్వం తప్పిదాలపై వైయస్.జగన్ నేతృత్వంలో పోరాటం ఆగదని వెల్లంపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు.

# మాఘ పౌర్ణమి వేళ స్వర్ణకవచధారిణి ముంగిట కూచిపూడి నృత్యం

**విజయవాడ అందరికీలాద్రి ఫిబ్రవరి 1( మనం న్యూస్ )** మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సకల కళలకు అధినేత్రి అయిన శ్రీ కనకదుర్గమ్మ వారు స్వర్ణ కవచంతో ధగధగమెరుస్తూ భక్తులకు దివ్య దర్శనమిస్తున్న వేళ, అమ్మ వారి ముంగిట కూచిపూడి నృత్య వైభవం ఆవిష్కృతమైంది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలోని “ధర్మపథం” కళావే దికపై ఆదివారం సాయంత్రం విజయ వాడకు చెందిన ప్రముఖ నృత్య గురువు శ్రీమతి వై.ఎస్.వి.ఎన్. అనురాధ శిష్యబృందం ప్రదర్శించిన సంప్రదాయ కూచిపూడి నృత్యం



భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తాయి. స్వర్ణకవ చధారిణిగా వెలిగిపోతున్న అమ్మవారి సన్నిధిలో విద్యార్థులు తమ అద్భుత అభినయంతో నీరాజనాలు అర్పించారు. వినాయక కౌత్వం: ఓంకార స్వరూపుడైన విఘ్నేశ్వరుని స్తుతిస్తూ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. జతి స్వరం: కూచిపూడి నృత్యంలోని లయబద్ధమైన పాద విన్యాసాలను విద్యార్థులు అత్యంత నైపుణ్యంతో ప్రదర్శించారు. రామాయణ శబ్దం: శ్రీరామ చంద్రుని జీవిత ఘట్టాలను, రావణ సంహారాన్ని విద్యార్థులు తమ అభినయం ద్వారా కళ్లకు కట్టారు. శివ తాండవ స్తోత్రం: శివుని రౌద్ర తాండవాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తిల్లాన: కార్యక్రమ ముగింపులో వేగవంతమైన జతులతో సాగిన తిల్లాన ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాఘ పౌర్ణమి వంటి పవిత్ర దినాన, స్వర్ణకవచ అలంకారంలో ఉన్న అమ్మవారి ముంగిట ప్రదర్శన ఇవ్వడం తమకు లభించిన గొప్ప భాగ్యమని గురువు వై.ఎస్.వి.ఎన్. అనురాధ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం దేవస్థానం అధికారులు గురువును, విద్యార్థులను దుశ్శాలువాలతో సత్కరించి, అమ్మవారి శేషవస్త్రం మరియు ప్రసాదాలను అందజేశారు. మాఘ పౌర్ణమి కావడంతో ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు, స్వర్ణ కవచాలంకృత అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ధర్మపథం వేదిక వద్ద జరిగిన ఈ నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి కళాకారులను అభినందించారు.



# నరేంద్ర మోడీ నాయకత్వానికి కృతజ్ఞతగా పాలాభిషేకం

## కేఎల్ రావు పార్క్‌లో ఘనంగా బీజేపీ రాష్ట్ర ఎస్సి మోర్చా. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురే

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి కృతజ్ఞతగా విజయవాడ నగరంలోని కేఎల్ రావు పార్క్, విజయ డైరీ సమీపంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్స్ పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రజల్లో విశేష మద్దతు లభిస్తోందని తెలిపారు. పేదలు, యువత, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతిని కేంద్రంగా చేసుకుని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలే ఇందుకు కారణమని పేర్కొన్నారు.

దేశాన్ని "వికసిత్ భారత్" దిశగా తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతో ప్రధాని మోడీ పనిచేస్తున్నారని పంతాల సురేష్ అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆర్థికాభివృద్ధి అనే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భారతదేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని స్పష్టం చేశారు.

ప్రత్యేకంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పేదలకు సంక్షేమ పథకాలు, దళితులు–అణగారిన వర్గాలకు గౌరవంతో కూడిన అభివృద్ధి అనే దిశగా మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన వివరించారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ శ్రేణులు ఈ కార్యక్ర మాన్ని నిర్వహించి తమ ఆనందాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేశారని నాయకులు తెలిపారు. పార్టీ శ్రేణుల ఐక్యత, ఉత్సాహం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ అడ్డూరి శ్రీరామ్ బీజేవైఎం రాయలసీమ జోన్ ఇన్చార్జి శ్రీ గుడిపాటి సుబ్బరాజు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు బీజేపీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తాయని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.



## నాయకుడు చంద్రబాబు పై, దుర్మార్గపూ వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబునీ ప్రజలే పొలిటికల్ ఎన్కౌంటర్ చేస్తారు: ఎమ్మెల్యే బోడే ప్రసాద్

**పెనమలూరు ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )** పెనమలూరు నియోజకవర్గం పోరంకి తెదేపా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ , తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పై, మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన దుర్మార్గపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ఎవరైనా, ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతి అంశాలపై సద్విమర్శలు చేయాలే గానీ, ఏ మనిషీ మాట్లాడలేని పదజాలాన్ని వాడుతూ, దుర్మార్గంగా పరుష పదజాలాన్ని వాడిన అంబటి రాంబాబు వ్యక్తిత్వాన్ని ప్రజలు ఇప్పటికే వ్యతిరేకిస్తున్నారని, 2019–24 ప్రభుత్వ సమయంలో వ్యవస్థలను, నిధులను దుర్వినియోగ పరచిన వైసీపీ జగన్మోహనరెడ్డినీ, 2024 ఎన్నికలలో 11 సీట్లకు పరిమితం చేశారన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , అంబటి రాంబాబు వ్యాఖ్యలకు పరాకాష్టగా 2029 ఎన్నికల్లోపే వైకాపా నాయకులకు ప్రజలే పొలిటికల్ ఎన్కౌంటర్ చేస్తారని హెచ్చరించారు. కూటమి నేతల ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , తెదేపా అధినేత, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పై, దుర్మార్గపు వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు దిష్టి బొమ్మను దహనం చేసి, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు...

# అంబటి రాంబాబు వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేసిన ఎస్సీ మైనార్టీ నాయకులు

**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )** అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలంటూ సెంట్రల్ నియోజకవర్గ ఎస్సీ, మైనారిటీ, తెలుగు యువత కమిటీల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. అంబటి రాంబాబు దిష్టిబొమ్మను పాడే మీద మోసుకొని వెళ్లి దహన సంస్కారాలు నిర్వహిస్తూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.

సింగ్ నగర్ పైపుల్ రోడ్‌లోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద, ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం సింగ్ నగర్ అమెరికన్ హాస్పిటల్ పక్కన గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలంటూ పోలీసులకు అందజేయనున్న ఫిర్యాదు పత్రాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సమర్పించారు, అనంతరం అంబటి రాంబాబు దిష్టిబొమ్మను పాడే మీద మోసుకొని వెళ్లి దహన సంస్కారాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా టిడిపి ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ, రేపు విజయవాడ సీపీ ని కలిసి అంబటి రాంబాబుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. విజయవాడకు అంబటి రాంబాబు ఎప్పుడు వచ్చినా ప్రజలు తిరస్కరించి, తీవ్ర నిరసన వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.. ఈ సందర్భంగా బెజ్జం జైపాల్, ఎస్కే గౌస్ బాషా, వేల్పుల రాజేష్ మాట్లాడుతూ, అంబటి రాంబాబు మాట్లాడిన ప్రతి ఒక్క మాటకు పూర్తి బాధ్యత వహించాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను, ప్రజాస్వామ్య విలువలను అవమానించేలా



జరిగిన ఈ వ్యాఖ్యలు ఏమాత్రం సహించదగినవి కావని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఈ వ్యాఖ్యలు మాట్లాడించాడా లేదా అన్న విషయాన్ని తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ వ్యవహారంతో ఆయనకు సంబంధం లేకపోతే, దానిని స్పష్టంగా ప్రకటించాల్సిన బాధ్యత ఆయనదేనని అన్నారు. నాటి వైసీపీ ప్రభుత్వంలో ఉన్న అంబటి రాంబాబు చేస్తున్న ప్రతి ఒక్క వికృత చేష్ట ప్రజలను అవమానించే విధంగా ఉందని విమర్శించారు..శ్రీఈ వ్యవహారంతో జగన్ మోహన్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోతే, అంబటి రాంబాబును వెంటనే వైసీపీ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగం కల్పించిన నిబంధనల ప్రకారం న్యాయస్థానాలు కఠిన చర్యలు తీసుకోవాలని, సరైన సెక్షన్లలో కేసులు నమోదు చేసి అంబటి రాంబాబుకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు గారిపై చేసిన వ్యాఖ్యల తీరును చూసి అంబటి రాంబాబు ప్రవర్తన ఏ స్థాయిలో ఉందో ప్రజలందరికీ అర్థమవుతోందని అన్నారు..గతంలోనే అనేక అవినీతి కార్యక్రమాల్లో అంబటి రాంబాబు పాత్రపై ప్రజలకు పూర్తి అవగాహన ఉందని, జరిగిన దానికి తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని తెలిపారు. అలా చేయని పక్షంలో ఈ వ్యవ హారానికి వైసీపీ పార్టీ మొత్తం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిం చారు.. లేకపోతే విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు..ఈ నిరసన కార్యక్రమంలో:- ఎస్సీ సెల్ అధ్యక్షులు బెజ్జం జైపాల్, తెలుగు యువత అధ్యక్షులు వేల్పుల రాజేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె గౌస్ బాషా, సెంట్రల్ నియోజకవర్గ ఎస్సీ, మైనారిటీ, తెలుగు యువత కమిటీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాడిదకు మాజీ మంత్రి అంబటి రాంబాబు చిత్రపటాన్ని కట్టి నిరసన తెలిపిన తెలుగుదేశం మహిళల గళం



**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 1 (మనం న్యూస్ )** సింగ్ నగర్ పైపుల్ రోడ్, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్ర హం వద్ద ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు, మహిళలపై, ప్రజాప్రతి నిధులపై అవమానకర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు వైఖరిని ఖండిస్తూ, గాడిదకు ఆయన చిత్రపటాన్ని కట్టి నిరసన తెలియజేశారు.. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ మాట్లాడుతూ :-అంబటి బాబు మాట్లాడిన ప్రతి ఒక్కమాటకు పూర్తి బాధ్యత వహించాల్సిందే, రాష్ట్ర ప్రజలను, ప్రజాస్వామ్య విలువలను అవమానించేలా జరిగిన ఈ వ్యాఖ్యలు ఏమాత్రం సహించదగినవి కావు, ఇలాంటి మాటల వెనుక ఎవరి ప్రోత్సాహం ఉందో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఈ వ్యాఖ్యలు మాట్లాడించాడా లేదా అనే విషయాన్ని తక్షణమే బయటకు చెప్పాలి, ఒకవేళ ఆయనకు ఈ వ్యవహారంతో సంబంధం లేకపోతే, దానిని స్పష్టంగా ప్రకటించాల్సిన బాధ్యత ఆయనదే, నాటి వైసీపీ ప్రభుత్వంలో ఉన్న అంబటి రాంబాబు చేస్తున్న ప్రతి ఒక్క వికృత చేష్ట ప్రజలను అవమానించే విధంగా ఉంది. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై, ఆయన కుటుంబ సభ్యులపై పచ్చి బూతులతో మాట్లాడటం రాజకీయ సంస్కృతికి పూర్తిగా విరుద్ధం..

ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలపై జగన్ మోహన్ రెడ్డి మౌనం వీడాలి. సమాధానం చెప్పకుండా తప్పించుకుంటే, ఈ మొత్తం వ్యవహారానికి ఆయన కూడా బాధ్యత వహించాల్సి వస్తుంది,ఈ వ్యవహారంతో జగన్ మోహన్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోతే, అంబటి రాంబాబును వెంటనే వైసీపీ పార్టీ నుంచి బహిష్కరించాలి. అంతేకాకుండా, రాబోయే రోజుల్లో ఏ పదవికీ, ఏ స్థానం నుంచీ కూడా పోటీ చేసే అర్హత లేకుండా ప్రకటించాలి..

గతంలోనే అనేక అవినీతి కార్యక్రమాల్లో ఆయన పాత్ర గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉంది, జరిగిన దానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి, అలా చేయని పక్షంలో ఈ వ్యవహారానికి వైసీపీ పార్టీ మొత్తం బాధ్యత వహించాల్సి ఉంటుంది, లేకపోతే విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టంగా హెచ్చరిస్తున్నాం...

అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని తీవ్రంగా ఖండించారు, రాజకీయ నాయకుని ముసుగులో ఉండి అసభ్యకర పదజాలంతో మాట్లాడే వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి కుట్రపూరిత వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తాయని హెచ్చరించారు... అలాగే, చంద్రబాబు నాయుడు ఏడు పదుల వయస్సులోనూ నవ్యాంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆయనపై అవమానకరంగా మాట్లాడటం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యాఖ్యలను నియంత్రించేందుకు అవసరమైతే చట్టాలలో సవరణలు చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మాటలపై ఇక ఉపేక్ష ఉండకూడదని స్పష్టం చేశారు.. ఈ నిరసన కార్యక్రమంలో:- సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, మాజీ కార్పొరేటర్లు ఎరుబోతు శ్రావణి, పిరియ జగదాంబ, డివిజన్ ఇంచార్జ్ లు దాసరి దుర్గారావు, పైడి శ్రీను, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజాస్వామ్య మర్యాదలు పాటించాలంటూ నినాదాలు చేశారు.